# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శనివారం | 29 జూన్, 2024 | పేజీలు : 04


## పెన్షనర్ల సమస్యల కోసం త్వరలో సిఎంతో సమావేశం




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ప్రభుత్వం నుండి రావలసిన పెన్షనర్లకు రావాల్సినటువంటి డిఆర్, పిఆర్‌సి, ఈహెచ్‌ఎస్ సాధన కోసం త్వరలో సీఎం రేవంత్‌రెడ్డితో 10 వేల మంది పెన్షనర్లతో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర పెన్షనర్స్ అధ్యక్షులు జి.దామోదర్‌రెడ్డి తెలిపారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగిన ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారం ఇటీవల త్రిసభ్య కమిటీ అధ్యక్షుడు జి.చిన్నా రెడ్డి, కోదండ రామి రెడ్డిలను కలిసినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో పెన్షనర్స్ సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించడం జరిగిందని, అయినా వాటిని సాధించుకోలేకపోయామని పేర్కొన్నారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనతో పెన్షనర్ల సమస్యలు పరిష్కరిస్తుందని ఆశిస్తున్నామన్నారు. జిల్లా అధ్యక్షులు జి.వెంకట్ రెడ్డి అధ్యక్షత వహించగా ప్రధాన కార్యదర్శి జెల్లా. శ్రీశైలం, ఎస్. అమృతా రెడ్డి,గాయం నారాయణ్ రెడ్డి , మోహన్ రావు, జిల్లా శాఖ కార్యవర్గ సభ్యులు, మండల శాఖ అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు.

### సంక్షేమ వసతి గృహాల పట్ల
## పర్యవేక్షణ, శ్రద్ధ ఉండాలి



**ప్రజాపక్షం/యాదాద్రి :** సంక్షేమ వసతి గృహాల పట్ల నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ ఉండాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే ఆదేశించారు. శుక్రవారం ఆయన కాన్ఫరెన్స్ హాలులో వివిధ సంక్షేమ శాఖల అధికారులు, సంక్షేమ వసతి గృహాలు, గురుకుల విద్యాలయాల ప్రిన్సిపాళ్లతో ఆయన సమావేశమై వాటి పనితీరును సమీక్షిస్తూ వసతి గృహాలు, విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. విద్యా సంవత్సరం ప్రారంభమైనందున, కొత్త విద్యార్థులు వస్తున్నందున డార్మినేటరీలలో విద్యార్థుల ట్రంక్ పెట్టెలు అస్తవ్యస్తంగా ఉండనివ్వవద్దని, స్టడీ రూములను శుభ్రం చేయించాలని, వాష్ రూములు, వాష్ చేసే ప్రాంతాలు, టాయ్లెట్స్, స్నానపు ఏరియాలు బ్లీచింగ్ పౌడర్‌తో క్లీన్ గా వుండాలని తెలిపారు. వర్షాకాలం కాబట్టి పొడి వాతావరణంలో వంట సామాగ్రి వుండేలా చూడాలని, వంట మనిషి సామాగ్రిని స్టోర్ చేసే విధానాన్ని పరిశీలించాలని, చిన్న విషయాల పట్ల కూడా జాగ్రత్తగా ఉండాలని, వంట చేసే విధానంపై సరైన ప్రోటోకాల్ పాటించాలని ఆదేశించారు. వసతి గృహాల నిర్వహణలో ఎలాంటి లోపాలు ఉన్నా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఇఓ శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.ఎ.కృష్ణన్, జిల్లా వైద్య అధికారి డాక్టర్ పాపారావు, జిల్లా పంచాయితీ అధికారి సునంద, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి యాదయ్య, జిల్లా ఎస్‌సి అభివృద్ధి అధికారి జయపాల్ రెడ్డి, ఎస్‌సి కార్పోరేషన్ ఇది శ్యాంసుందర్, వసతి గృహాల ప్రిన్సిపాల్స్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం జోడేద్దుల్లా పాలన



### ఎమ్మెల్యే బాలునాయక్

**ప్రజాపక్షం/డిండి :** అభివృద్ధి, సంక్షేమం జోడేద్దుల్లా కాంగ్రెస్ ప్రభుత్వంలో రాబోవు రోజుల్లో పాలన పరుగులు తీయనుందని దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం డిండి ఐబిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్‌ఎల్‌బిసి టన్నెల్ పనులు పూర్తి చేయడం జరుగుతుందని, ఇరిగేషన్ సాగునీటి ప్రాజెక్టులను పరుగెత్తిస్తామని తెలిపారు. నియోజకవర్గంలోని గొట్టిముక్కల, సింగరాజుపల్లి, కిష్టారాంపల్లి ప్రాజెక్టులను పూర్తి స్థాయిలో మనుగడలోకి తెనున్నట్లు, డిండి అంగడి బజార్ నుండి అగ్రికల్చర్ ఫామ్ వరకు రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. మంచి మెజార్టీ అందించిన డిండి పట్టణాన్ని అన్ని విధాలుగా అబివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. విద్యా, వైద్యం, ఇరిగేషన్‌కు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని సూచించారు. ఈసమావేశంలో జెడ్పిటిసి దేవేందర్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు రాజేష్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వర్‌రావు, నాయకులు నాగార్జున్‌రెడ్డి, యాదగిరిరావు, దామోదర్, జంగారెడ్డి, భాస్కర్, సిపిఐ నాయకులు వెంకటరమణ, బుచ్చిరెడ్డి, మైనోద్దిన్, విష్ణువర్ధన్, కాషన్న, శ్రీను, శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మణ్, వెంకటేష్, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

**అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి**

అధికారులు గ్రామాల అభివృద్ధికి చిత్త శుద్ధితో పనిచేయాలని ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ అధికారులకు సూచించారు. శుక్రవారం డిండి మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధి పథంలో గ్రామాలను నడిపించాలని సూచించారు. రాజకీయాల్లో ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు పదవి విరమణ పొందడం సహజం అని రాబోయే ఎన్నికల్లో మళ్ళీ తిరిగి ఎన్నిక కావాలని అనంతరం పదవికాలం ముగుస్తుండడంతో ఎంపిపి సునీత జనార్ధన్‌రావు, ఎంపిటిసిలకు శాలువా, మెమెంటోతో సన్మానించారు. ఈ సమావేశంలో ఎంపిపి మాధవరం సునీత, జెడ్పటిసి దేవేందర్‌రావు, తహాశీల్దార్ తిరుపతయ్య, ఎంపిడివో డానియల్, అధికారులు సామ్యనాయక్, విజయ్ ప్రకాష్, విజయ్‌కుమార్, డా. శైలి, రేణుక, ఎంపిటిసిలు వెంకటయ్య, రాధిక, శ్రీలత, శేఖర్‌రెడ్డి, కోఆప్షన్ జహంగీర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

### రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలలో
## మహిళలకు సమానత్వం కల్పించాలి




### ఐద్వా కేంద్ర కమిటీ సభ్యురాలు టి.జ్యోతి

**ప్రజాపక్షం/సూర్యాపేట:** మహిళలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలలో సమానత్వం కల్పించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం (ఐద్వా) కేంద్ర కమిటి సభ్యురాలు టి.జ్యోతి డిమాండ్ చేశారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నర్సింహారెడ్డి భవన్‌లో రెండు రోజులపాటు జరగనున్న ఐద్వా సూర్యాపేట జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు ముఖ్య అతిధిగా హాజరై ఆమె మాట్లాడారు. మద్యం, డ్రగ్స్‌ను నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. గత పది సంవత్సరాల కాలంలో దేశంలో మహిళలపై హత్యలు, హత్యాచారాలు పెరిగాయని, మహిళల కోసం అనేక చట్టాలు వస్తున్నప్పటికీ వాటిని అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యాలు చెందాయని విమర్శించారు. ఐద్వారాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని, మహిళలకు ఉచితం బస్సు ప్రయాణం, సబ్సీడిపై గ్యాస్ 500 రూపాయలు హామీలు అమలు చేసి, మిగత హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ప్రజలకు అవసరమైన విద్యా, వైద్యం ఉచితంగా అందించేందుకు నిధులు కేటాయించాలని కోరారు. అనంతరం శిక్షణ తరగతుల ప్రారంభ సూచికంగా ఐద్వాజెండాను సీనియర్ నాయకురాలు గోలి భాగ్యమ్మ ఆవిష్కరించారు. ఈ శిక్షణ తరగతులకు ప్రిన్సిపాల్‌గా జిల్లా ప్రధాన కార్యదర్శి మేకనబోయిన సైదమ్మ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు మద్దెల జ్యోతి, జూలకంటి విజయలక్ష్మి, అండం నారాయణమ్మ, సురబి లక్ష్మి, మునగాల జడ్పిటిసి దేశిరెడ్డి జ్యోతి, సృజన, నెమ్మాది లక్ష్మి, ముల్కూరి మణెమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.



వివరాలు మెయిన్‌లో


## గ్రామాలభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

## సమస్యల పరిష్కారానికి కృషి

### నల్లగొండ జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్



**ప్రజాపక్షం/చింతపల్లి :** ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని నల్లగొండ జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల తహసిల్దార్ కార్యాలయాన్ని జెసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలన్నారు. అర్హులైన వారికి పింఛన్ల మంజూరు కొరకు క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలన చేసి నిజమైన అర్హులకు అవకాశం కల్పించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు అసలైన లబ్ధిదారులను గుర్తించి అందించాలన్నారు. ధరణిలో ఉన్న భూ సమస్యలను సాధ్యమైనంత త్వరలో పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. మండల స్థాయి ప్రజావాణి, ముఖ్యమంత్రి స్థాయి ప్రజావాణి నుంచి వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక శ్రద్ధ వహించి పరిష్కరించాలన్నారు. క్షేత్రస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు కీలకపాత్ర వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విజయకుమార్, డిటి హర్షద్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ యాదయ్య, సర్వేర్ రతన్‌లాల్ తదితరులు పాల్గొన్నారు.

## బిసిల జనాభాకు అనుగుణంగా గురుకులంలో సీట్లను పెంచాలి



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** బీసీల జనాభాకు అనుగుణంగా బీసీ గురుకులాల్లో సీట్లను పెంచాలని గురుకులాల సెక్రటరీ సైదులుకు వినతిపత్రం అందచేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ గురుకుల పాఠశాలల్లో సీట్ల కోసం వేల సంఖ్యల్లో విద్యార్థులు దరఖాస్తు చేసుకుంటే కేవలం వందల మందికే అవకాశం వస్తుండడంతో బీసీ విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గమనించి బీసీ విద్యార్థులు నష్టపోకుండా గురుకులాల్లో సీట్లను సంఖ్యను పెంచాలని కోరారు. కార్యక్రమంలో గుంటి మహేష్, నాగేందర్, కొండల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



**ప్రజాపక్షం/మునుగోడు :** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా విద్యా అధికారి బొల్లారం బిక్షపతి ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం పాఠశాలను జిల్లా విద్యా శాఖ అధికారి అకస్మిక తనిఖీ చేసి ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులతో మాట్లాడి పాఠశాలల్లో కల్పించినటువంటి సౌకర్యాలను గూర్చి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా జరిగే మరమతుల పనులను పరిశీలించి త్వరితగతిన పనులని పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు అందించి నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్య, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# డిండి ప్రాజెక్టు నీటి విడుదల



**ప్రజాపక్షం/డిండి :** మండల పరిధిలో ఉన్న డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నుండి ఆయ కట్టు ప్రాంతానికి అచ్చంపేట ఎంఎల్‌ఎ చిక్కుడు వంశీకృష్ణ, ప్రాజెక్టు అధికారి ఈఈ శ్రీధర్‌రావులతో కలిసి నీటిని విడుదల చేసిన దేవరకొండ ఎంఎల్‌ఎ నేనావత్ బాలునాయక్‌ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీపై ఇప్పటికే కేబినెట్ ఆమోదం తెలిపిందని, వ్యవసాయాన్ని పండగ చేయాలలన్నదే కాంగ్రెస్ పార్టీ విధానం అని మాట ఇస్తే మడవ తిప్పని నాయకులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, రేవంత్‌రెడ్డిలు అని కాంగ్రెస్ మాట ఇస్తే అది శాసనం అని ఇచ్చిన మాట ప్రకారం రూ. 2లక్షల రుణమాఫీ చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని అన్నారు. 12డిసెంబర్ 2018 నుండి 09 డిసెంబర్ 2023 మధ్య రుణాలు తీసుకున్న రైతులకు రుణమాపీ చేయాలని నిర్ణయించిందని రుణమాఫీకి దాదాపు రూ. 31వేల కోట్లు అవసరంఅవుతుందని అయినప్పటికి రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం రుణమాఫీ చేయాలని నిర్ణయించిందని, నిజమైన రైతులకు భరోసాను అందించేందుకు ఉప ముఖ్యమంత్రి నేతృత్వంలో మంత్రివర్గ ఉప సంఘం నియమించడం జరిగిందని అన్నారు. జులై 15లోగా కేబినెట్ సబ్ కమిటి ప్రభుత్వానికి నివేదిక అందిస్తుందని, ఈ నివేదికను శాసనసభలో ప్రవేశపెట్టి అందరి సూచనలతో పారదర్శకంగా రైతు భరోసా అమలు చేస్తాం అని అన్నారు. ఈకార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కిరాణా షాపులపై లీగల్ మెట్రాలజీ శాఖ తనిఖీలు

### నిబంధనలు పాటించని దుకాణాలకు రూ. 1,80,000 జరిమానా



**ప్రజాపక్షం/దేవరకొండ :** దేవరకొండ కిరాణా షాపులపై ఫిర్యాదు నేపథ్యంలో శుక్రవారం లీగల్ మెట్రాలజీ శాఖ జిల్లా అధికారి పి. రామకృష్ణ ఆధ్వర్యంలో పట్టణంలోని పలు కిరాణా దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. అందులో ముఖ్యంగా శ్రీపద్మ కిరాణం అండ్ జనరల్ స్టోర్స్, జహ్నవి ట్రేడర్స్, ఎస్ఎల్ఎన్ స్వామి కిరాణం, ధనలక్ష్మి ట్రేడర్స్ అండ్ కో, గోపికృష్ణ కిరాణం, అంజలి సూపర్ మార్కెట్, నాళ్ల పెద్దమారయ్య కిరాణం, లక్ష్మీ గణపతి కిరాణం, సాయి లక్ష్మి కిరాణంలలో ప్యాకేజీలపై మ్యానిఫ్యాక్చరింగ్ అడ్రస్, ఎంఆర్‌పి, డేట్ ఆప్ మ్యానిఫ్యాక్చరింగ్, కస్టమర్ కేర్ నెంబర్, ఈమెయిల్ ఐడి, అడ్రస్ వంటి వివరాలు ముద్రించబడి లేకపోవడంతో వారిపై తొమ్మది కేసులు నమోదు చేసి రూ. 1,80,000 జరిమానా విధించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యాపారస్తులు దుకాణాలలో డిక్లరేషన్ లేని ప్యాకేజీలు అమ్మరాదని అటువంటివి తనిఖీలలో దిరికినట్లయితే వారికై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేకాంకుడా ప్యాకింగ్ చేసేవారు విధిగా ప్యాకింగ్ లైసెన్స్ తీసుకోవాల్సి ఉంటుందని, వేయింగ్ మిషన్స్ వాడే వారు వెరిఫికేషన్ సర్టిఫికేట్స్ తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా వినియోగదారులు వారికి ఎటువంటి కంప్లైంట్ ఉన్న లీగల్ మెట్రోలజి శాఖ కార్యాలయంను సంప్రదించవచ్చని లేదా వాట్సాప్ ద్వారా 9010651783కి కంప్లైంట్ నమోదు చేసుకోవచ్చని జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి రామకృష్ణ తెలిపారు.

## ఇచ్చిన హామీలను మరిచిన కాంగ్రెస్

**ప్రజాపక్షం/గుండాల :** ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి రాగానే మరిచి ఢిల్లీలో ప్రదక్షణలు చేస్తుందని ఆలేరు మాజీ ఎంఎల్‌ఎ, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ ప్రభుత్వాన్ని విమర్శించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నేరవేరుస్తామని ప్రజలకు మాయమాటలు చెప్పి నేడు ఇచ్చిన హామీలను మరిచి ఢిల్లీలో ప్రదక్షణలు చేస్తుందని విమర్శించారు. ప్రజలకు ఆరు గ్యారెంటీల పేరుతో ఎదో హడావీడి చేసి చేతులు దులుపుకున్నారని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు దాటిన నేటికి వృద్దులకు, వికలాంగులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు పెంచుతామన్న పెన్షన్లు అతిగతి లేవని అన్నారు. ఎన్నికల ముందు అదిచేస్తాం ఇది చేస్తాం అని నేడు అధికారంలోకి రాగానే ఏమి చేయకుండా అధికారాన్ని అనుభవిస్తున్నారని ఎద్దేవా చేశారు. నేటికి రైతులకు రైతు బంధు అందించలేదని, రైతు రుణమాఫీ విషయంలో ఆగస్టు 15 లోపు చేస్తామని రుణమాఫీ చేయకముందే సంబురాలు జరుపుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నేరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

## గ్రామాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**ప్రజాపక్షం/చండూరు:** గ్రామ పంచాయితీల స్పెషల్ ఆఫీసర్లు , పంచాయితీ కార్యదర్శులు గ్రామల్లోని సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపిపి అవ్వారు గీత శ్రీనివాస్ జడ్పిటిసి కర్నాటి వెంకటేశం అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాయలంలో ఎంపిపి అవ్వారు గీతశ్రీనివాస్ అధ్యక్షతన పదవి కాలపరిమితి చివరి సర్వసభ్య సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం మొదలైనందున మండలంలోని వివిధ గ్రామాలలో ఎక్కడ కూడా జ్వరాలు, అంటు వ్యాధులు ప్రబలకుండ వైద్యాధికారులు తగు జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో ఎఎన్ఎంలు, ఆశావర్కలు అధికారులతో కలిసి పనిచేస్తూ ప్రజలు ఆనారోగ్యాలకు గురికాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల ఆవరణలను శుభ్రంగా ఉంచుకోవలసిన భాధ్యత ప్రత్యేక అధికారులపై ఉందన్నారు. బోడంగిపర్తి, పుల్లెంల గ్రామాలలో మిషన్ భగీరథ నీళ్ళు రావడం లేనందున వెంటనే మిషన్ భగీరథ నీళ్లు గ్రామాలకు వచ్చే విధంగా చూడాలని అదికారులను ఆదేశించారు. ఆర్అండ్‌బి రోడ్డు , పంచాయితీ రోడ్ల నిర్మాణ పనులు వేగంగా జరిగే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలఅన్నారు. జూలై నాలుగుతో ఎంపిటిసిలు, జడ్పిటిసిల పదవి కాలం ముగుస్తున్నందున ప్రజలతో ,అధికారులతోకలిసి మెలిసి ఉండే విధంగా ఉండాలని ప్రజాప్రతినిధులకు సూచించారు. ప్రజా ప్రతినిధులకు చివరి సర్వసభ సమావేశం సందర్భంగా ప్రతి శాఖపై క్షుణంగా సమీక్ష నిర్వహించారు. అనంతరం ఎంపిపి ,ఎంపిటిసి లకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కర్నాటి వెంకటేశం, ఎంపిడిఓ అనురాధ, తహసీల్దార్ దశరథ , డిప్యూటీ తహసీల్దార్ నిర్మాలదేవి, సూపరిండెంట్ మనోహర్, ఎంపిటిసిలు పల్లె వెంకన్న, గొరిగె సత్తయ్య, చేపూరి యాదయ్య, చెరుపల్లి భాస్కర్, కావలి మంగమ్మ, తిప్పర్తి లక్ష్మమ్మ, నాతాల వనమ్మ , పిఆర్ ఏఈ రమేష్, ఏఓ, మండల స్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్‌పి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** నల్గొండ జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ శుక్రవారం కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎస్పి మాట్లాడుతూ శాంతిభద్రతలను కాపాడడంలో నిర్లక్ష్యం వహించకూడదని పోలీసులకు సూచించారు. మండల సర్కిల్ పరిధిలో ఎప్పటికప్పుడు నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేయడంతో పాటు మాదక ద్రవ్యాల రవాణా, వాటిని సేవించే వారిపై దృష్టి పెట్టి అదుపు చేయాలని అన్నారు. ఎలాంటి అసాంఘీక కార్యకలాపాలు జరగకుండా నిరంతరం నిఘా పెట్టి ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. డిఎస్పి గిరిబాబు, సిఐ ధనుంజయగౌడ్, ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం



**ప్రజాపక్షం/నందికొండ :** నందికొండ మునిసిపాలిటీ పరిధిలోని స్థానిక ఏరియా కమలా నెహ్రు ఆసుపత్రిలో శుక్రవారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భాను ప్రసాద్ మాట్లాడుతూ రక్తదాన శిబిరంలో మొత్తం 24 మంది పాల్గొని రక్తదానం చేయటం జరిగిందని ఈ సందర్భంగా వారిని నభినందిస్తూ రక్తం కొరత వ ల్ల అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని, అటువంటి వారందరికీ రక్తదాతలు ఇచ్చే రక్తం సంజీవని అని పేర్కొన్నారు. రక్తదానం చేయడం వల్ల దాతలకు ఆరోగ్యం మరింత మెరుగ్గా ఉంటుందని తెలిపారు. తరచుగా ఇటువంటి రక్తదానం శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నవ్య, మ్యాట్రిన్ పద్మావతి, బ్లడ్ స్టోరేజ్ సిబ్బంది వీరబాబు,రాజు, సరిత, లీనప్రియా , మధునవనీత, దుర్గయ్య పాల్గొన్నారు.

## బాల్యం పిల్లల హక్కు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** బాల్యం పిల్లల హక్కు అని 18 సంవత్సరాల వరకు బాలలందరూ చదువుకోవాలని బాలల సంక్షేమ సమితి చైర్మన్ చింత కృష్ణ అన్నారు. శుక్రవారం ప్రపంచ కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని జెడ్‌పి హెచ్ఎస్ బొట్టుగూడ పాఠశాలలో నేషనల్ ఆదివాసి సాలిడారిటి కౌన్సిల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పిల్లల తల్లిదండ్రులు బలవంతంగా పనిలో పెట్టినట్లయితే 1986 బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, నియంత్రణ చట్టం పిల్లలను పనిలో పెట్టుకున్న యజమానులు శిక్షకు గురవుతారని తెలిపారు. బాలికలు మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ నిర్మల, మహేష్, ప్రధానోపాధ్యాయులు మేడిపల్లి లింగయ్య, తీగల శంకరయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్‌వి పే పార్కింగ్‌ను ప్రారంభించిన ఎంపిపి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** మండల కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో ఎస్వీ షాపింగ్ కాంప్లెక్స్ సెల్లార్‌లో నూతనంగా నిర్ణీత రుసుముతో ఏర్పాటు చేసిన పే పార్కింగ్‌ను శుక్రవారం ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ నూతన ఆలోచనలతో స్వయం ఉపాధి పొందుతూ పట్టణంలో ట్రాఫిక్ ఏర్పడకుండా తక్కువ రుసుముతో కారు పార్కింగ్ సౌకర్యాన్ని కల్పించడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి, వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, ప్రెస్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు ఏరుకొండ రాము, పార్కింగ్ కాంట్రాక్టర్ బొడ్డుపల్లి బాలకృష్ణ, కాంగ్రెస్ మండల యువజన అధ్యక్షుడు మూడావత్ మంగ్యనాయక్, తోటపల్లి వెంకటయ్య, వరికుప్పల శ్రీను, తోటపల్లి శ్రీను, రమేష్‌నాయక్, కళమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న డిసిఎంన్ వ్యాన్

## ప్రమాదంలో ఒకరు మృతి

**ప్రజాపక్షం/నేరేడుచర్లః** ద్విచక్ర వాహనాన్ని డిసిఎం వాహనం ఢీకొన్న ప్రమాదంలో ఒక వ్యక్తి మృతిచెందిన ఘటన శుక్రవారం పట్టణ శివారులో చోటు చేసుకుంది.పట్టణ ఎస్ఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలో రాజీవ్‌నగర్‌కు చెందిన షేక్ యూసూఫ్ (55) తన ద్విచక్ర వాహనంపై ఉదయం నేరేడుచర్ల నుండి మిర్యాలగూడకు వెళ్తుండగా మార్గమధ్యలో పట్టణ శివారులో అవని రైస్‌మిల్లు వద్దకు చేరుకోగానే మిర్యాలగూడవైపు నుండి వస్తున్న డిసిఎం నెంబర్ టిజి 08టి1798 గల డ్రైవర్ బాషనబోయిన సిద్దిరాములు అతివేగంగా,అజాగ్రత్తగా నడిపి ఎదురు వస్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడంతో బైక్ వస్తున్న షేక్ యూసూఫ్ తలకు,కాళ్లకు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందాడని తెలిపారు. మృతుని కుమారుడు యునాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి



**ప్రజాపక్షం/కోదాడః** రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి అన్నారు.శుక్రవారం పట్టణంలోని లక్ష్మి గణపతి, రాజ్యలక్ష్మి ,చంద్రకళ సీడ్స్, తమ్మర సహకార సంఘంలో విత్తనాలు, ఎరువుల బస్తాలను ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలన్నారు.ఎంఆర్‌పి ధర కంటే అధికంగా అమ్మకూడదని సూచించారు.సీజన్ ప్రారంభం అయినందున రైతులకు కావాల్సిన ఎరువులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.అనంతరం తమ్మరబండపాలెంలో రైతులు వేసిన జిలుగు పంటను పరిశీలించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు పాలెం రజనీ, ఎంఈవో ఆఫ్రిన్, సీఈవో వెంకటేశ్వర్లు, డీలర్లు పాల్గొన్నారు.

# డ్రైనేజీ పనుల శంకుస్థాపన

**ప్రజాపక్షం/వేములపల్లి :** మండలంలోని కామపల్లి గ్రామంలో డ్రైనేజీ పనులకు జెడ్పిటిసి సభ్యులు ఇరుగు మంగమ్మ వైస్ ఎంపీపీ పాదురి గోవర్ధనతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామేపల్లి గ్రామంలో మంచినీటి సమస్య తీర్చడం కోసం వైకుంఠధామంలో మంచినీటి సమస్య తీర్చడం కోసం అలాగే ఆ గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం కోసం జడ్పీ నిధుల నుండి 6,60,000 శాంక్షన్ చేయించి శుక్రవారం శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రేవల్లి రామచంద్రయ్య, ఇరుగు వెంకటయ్య, గ్రామస్తులు ఉన్నారు.



# ప్రజావాణి, ధరణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

**ప్రజాపక్షం/చందంపేట:** ప్రజావాణి, ధరణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి ఆదేశించారు. దీనివలన నిజమైన లబ్దిదారులకు జాప్యం లేకుండా వారి సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు. శుక్రవారం చందంపేట తహశీల్దార్ కార్యాలయాన్ని, ఎంపిడివో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆయన గత సోమవారం నిర్వహించిన ప్రజా వాణిలో




ఎన్ని ఫిర్యాదులు స్వీకరించారని అడగగా మొత్తం 266 ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తహశీల్దార్ శ్రీనివాస్ కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం ఎంపిడివో కార్యాలయంలో ప్రజావాణి పిటిషన్లు, ఆయా కేటగిరి వారిగా వచ్చిన ఫిర్యాదులను అడిగి తెలుసుకున్నారు. పరిష్కారం చేయగలిగినవి తక్షణమే చేయాలని, పెండింగ్లో లేకుండా చూడాలని, ఒక వేళ పరిష్కారం కాని ఫిర్యాదులను ఫిర్యాదు దారులకు స్పష్టంగా తెలియజేయాలని ఆయన ఎంపిడివో లక్ష్మిని ఆదేశించారు. ఈకార్యక్రమంలో దేవరకొండ ఆర్డివో శ్రీరాములు, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిడివో లక్ష్మి, ఎంపిపి పార్వతి ఉన్నారు.

# మంత్రి ఉత్తమ్ సహకారంతో సమగ్ర అభివృద్ధి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్ః** రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి జరుగుతుందని ఎంపిపి శ్రీనివాస్,పిఏసిఎస్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు అన్నారు.శుక్రవారం మండలంలోని మగ్రిగూడెం గ్రామంలో ఎన్ఆర్ఈజిఎస్ నిధుల నుండి మంజూరైన రూ.10లక్షలతో నిర్మించే సిసిరోడ్డు పనులను వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా అభివృద్ధికి చిహ్నంగా మార్చేందుకు మంత్రి ఉత్తమ్ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు.గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో



బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, ఎంపిటిసిలు మచ్చ వెంకటేశ్వర్లు,యరగాని నరసింహారావు,మాజీ సర్పంచ్ సత్యనారాయణ,మౌలానా,సయ్యద్ ఇబ్రహీం,సయ్యద్ అజ్మతుల్లా,పసుపు లేటి జోగేశ్వరరావు, పిచ్చయ్య,సయ్యద్‌గౌస్,రబ్బానీ,గల్లా శ్రీనివాస్,సన్నిధి వెంకటనర్సయ్య,ముక్కా ఆదినారాయణ,మల్లేష్, మొహిను ద్దీన్,పాషా,రహ్మతుల్లా, అల్లాభక్షు, నాగరాజు, వీరబాబు పాల్గొన్నారు.

# నూతన ఒప్పంద వేతనాలను వెంటనే అమలు చేయాలి

**ప్రజాపక్షం/చివ్వెంలః** సివిల్ సప్లై హమాలీ కార్మికులకు నూతన ఒప్పంద రేట్లను వెంటనే అమలు చేయాలని ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం మండల కేంద్రంలో సివిల్ సప్లై హమాలీ కార్మికులతో మాట్లాడుతూ 2024 జనవరి 1 నుండి నూతన రేట్ల ఒప్పందాన్ని అమలు చేయాల్సి ఉన్న కానీ కాలయాపన చేయడం ఏమిటని ఆయన అన్నారు. ప్రభుత్వం అంగకరించిన పిఎఫ్ స్వీపర్లకు కనీస వేతనాలు వెంటనే అమలు చేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 35వేల హమాలీ కార్మికులు ఉన్న రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 80లక్షల తెల్లరేషన్ కార్డు దారులకు ,మధ్యాహ్న భజన పేదపిల్లలకు, హస్టల్ పిల్లలు, అంగన్‌వాడి కేంద్రాలకు బియ్యం,




ఇతర నిత్యవసర వస్తువులు అందించడంలో హమాలీ కార్మికుల పాత్ర కీలకమని అందుకుని వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు.కనీస వేతనంతో పాటు పిఎఫ్,ఈఎస్ఐ,పెన్షన్ గ్రాట్యుటీ తదితర చట్టబద్ద హక్కులతో పనిభద్రత కల్పించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో హమాలీ కార్మిక సంఘం అధ్యక్షుడు అమ్మయ్య, ఉపాధ్యక్షుడు యేసు,నవీన్,వెంకన్న,వినయ్,వెంకన్న, ఈదయ్య పాల్గొన్నారు.

# వచ్చేది మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమే

## జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్‌రావు

**ప్రజాపక్షం/తుంగతుర్తిః** అధికారం ఎవరికి శాశ్వతం కాదని మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేది ఖాయమని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎంపిటిసిల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు సాధ్యం కానీ హామీలతో అధికారంలోకి వచ్చిందన్నారు. ఈ ఆరునెలల కాలంలో కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయిందని అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నెరవేర్చని హామీలు ఇవ్వడంతో ప్రజలు మొగ్గుచూపి ఓటు వేశారని ఓటువేసి నేడు బాధపడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. సంవత్సరకాలంలో మళ్లీ తిరిగి బిఆర్ఎస్ పార్టీ ప్రభంజనం సృష్టి



స్తుందని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధిలో కార్యకర్తలు ఐక్యమత్యంతో పనిచేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక సీట్లు గెలుపొందే విధంగా కృషి చేయాలని ఆమె కోరారు. అనంతరం జెడ్‌పి చైర్‌పర్సన్ దీపిక యుగంధర్‌రావును స్థానిక ఎంపిపి గుండాగాని కవితరాములు గౌడ్, మండలంలోని ఎంపిటిసిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, గుండగాని రాములుగౌడ్, చెరుకు సృజనాపరమేష్, కవిత, మంగి, తునికి సాయిలు,తునికి లక్ష్మ మ్మ,గోపగాని శ్రీను, తడక మళ్ల రవికుమార్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# కెసిఆర్‌ను కలిసిన భరత్ గౌడ్

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** అమ్మనబోలు గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియా యాక్టివిస్ట్‌లతో కలిసి ఎర్రవెల్లిలోని ఫార్మ్ హౌస్ లో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా



మాట్లాడుతూ మాజీ ఎంఎల్‌ఏ చిరుమర్తి లింగయ్య, జెడ్‌పి చైర్మన్ బండా నరేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో నకిరేకల్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలియజేశారు.

# పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఎస్‌పి

**ప్రజాపక్షం /హాలియా :** నల్లగొండ ఎస్‌పి శరత్ చంద్ర పవార్ హాలియా పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల పరిధిలో



గల గ్రామాల గురించి పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల గురించి ఎస్ఐ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. స్టేషన్‌లో ఉన్న రికార్డులను పరిశీలించారు. శాంతి భద్రత పరిరక్షణలో పోలీసులు నిబద్ధతతో పని చేయాలని సూచించారు. ఎస్‌పి వెంట మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్ రాజు, హాలియా సిఐ జనార్దన్ గౌడ్ ఉన్నారు.

# జర్నలిస్టు కుటుంబానికి రూ.5లక్షలు ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ః** ఇటీవల అనారోగ్య కారణాల చేత మృతి చెందిన సీనియర్



జర్నలిస్టు ఎలక సైదులు కుటుంబానికి రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రూ.5లక్షల ఆర్థిక సహాయాన్ని శుక్రవారం పట్టణ కాంగ్రెస్ నాయకుల చేత అందచేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టు ఎలక సైదులు అకాల మృతి కాంగ్రెస్ పార్టీకి, పట్టణ ప్రజలకు తీరనిలోటన్నారు.నియోజకవర్గంలో అనేక అన్యాయాలు,అక్రమాలను వెలికితీసిన జర్నలిస్టు ఎలక సైదులు అన్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తన్నీరు మల్లిఖార్జున్‌రావు, చింతకుంట్ల లక్ష్మి నారాయణరెడ్డి, వంగవీటి రామారావు పాల్గొన్నారు.

# రజిజోత్సవాలను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/అనంతగిరిః** జూలై 7వ తేదీన హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో మేడి



పాపన్న నాయకత్వంలో జరిగే మాదిగ దండోరా రజితోత్సవాలను విజయవంతం చేయాలని మాదిర రిజర్వేషన్ సమితి రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ ఇంచార్జి బాణాల అబ్రహం మాదిగలకు పిలుపునిచ్చారు.శుక్రవారం మండల కేంద్రంలో మాదిగ రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్యాయాదిగ,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాబాబు మాదిగ ఆదేశాల మేరకు మాదిగ రిజర్వేషన్ సమితి మండల అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్‌మాదిగ మాదిగ దండోరా రజితోత్సవ ఉత్సవాల కరపత్రాన్ని అబ్రహం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 7, 1994లో ఏర్పడిన మాదిగ దండోరా ఉద్యమం మాదిగ రిజర్వేషన్ సమితిగా ఏర్పడి ఏబీసీడీ లక్ష్యంగా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లామన్నారు. కార్యక్రమంలో కొంద్రు బాబు,చిన్నం బాబు, కొంద్రు కృష్ణ, సూరపల్లి కిరణ్,చిన్నం రాజశేఖర్,రాంబాబు పాల్గొన్నారు.

# స్వర్ణగిరి సందర్శన తిరుమల అనుభూతి కలిగించింది

## జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎంఏ క్రిష్ణన్

**ప్రజాపక్షం/భువనగిరి:** స్వర్ణగిరీశుని దర్శనం ఏడుకొండల వేంకటేశ్వరుని దర్శన అనుభూతి కలిగించిందని యాదాద్రి భువనగిరి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎంఏ క్రిష్ణన్ అన్నారు. భువనగిరి మానేపల్లి హిల్స్ పై కొలువై ఉన్న స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా శుక్రవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి విగ్రహం తిరుమల వేంకటేశ్వరుని వలె ఉండటంతో తిరుమలకు వెళ్లిన భావన కలుగుతుందని చెప్పారు. స్వర్ణగిరీశుని దర్శనంతో అద్భుతమైన అనుభూతితో పవిత్రమైన భావన కలిగిందన్నారు. అదేవిధంగా స్వర్ణగిరి దేవాలయంలో వాసవి మాత, పరమేశ్వరి అమ్మవారు రూపాల విగ్రహాలు ఉండటం ఆనందంగా ఉందన్నారు. ఏది ఏమైనా ఒక పవిత్ర పుణ్యక్షేత్రానికి వచ్చిన భావన కలిగిందని ఇక్కడ ఉన్న అర్చకులు కూడా మంచి పద్ధతి ప్రకారం నడుచుకోవడం గమనించానని చెప్పారు. ఆధ్యాత్మికత, భక్తి భావం కలిగేలా అద్భుత ఆలయాన్ని నిర్మించబడటం సంతోషమన్నారు.



## బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి

**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు నియోజకవర్గానికి నిత్యం సేవలందిస్తూ ఆపదలో ఉన్న వారిని ఆపద్బాంధవుడుగా ఆదుకుంటున్న ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఉమర్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉంటూ సేవా కార్యక్రమాలు చేస్తున్న వ్యక్తికి మంత్రి పదవి ఇచ్చినట్లయితే ఆలేరు అభివృద్ధిలో ముందంజలో ఉంచుతారని తెలిపారు. ఎమ్మెల్యే గెలవకముందే ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన వ్యక్తి గెలిచినాక కూడా మాట తప్పకుండా ప్రజల్లో ఉంటూ ఆలేరు అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. అలాంటి వ్యక్తికి మంత్రి పదవి ఇచ్చినట్లయితే కాంగ్రెస్ పార్టీ మైనార్టీలకు మేలు చేస్తుంది అన్నారు.

## ఎరువుల దుకాణాల పరిశీలన



**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు మండల కేంద్రంలోని ఎరువులు, విత్తనాల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ మండల వ్యవసాయ అధికారి దీప్తి శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విత్తనాల ఎరువుల స్టాక్ రిజిస్ట్రాలను విత్తన ప్యాకెట్లపై గల వివరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు శాలిని, శివ కుమార్, ఎరువుల దుకాణాల నిర్వాహణలు తదితరులు పాల్గొన్నారు.

## నోట్ పుస్తకాల పంపిణీ



**ప్రజాపక్షం/ఆలేరు :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలో కొలనుపాక గ్రామంలో కాసం యాదగిరి జ్ఞాపకార్థం కుమారుడు సమ్మక్క సారలక్క వెంచర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మురళీమోహన్ రావు, వ్యవస్థాపకురాలు కుమారి సబిత రెడ్డి సహకారంతో నిరుపేద విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అమృతం బాలరాజు, మోత్కూర్ ఐలయ్య, వెంకటేశ్వర్ల రాజు, సోమన్న, నాగరాజు ఇమ్రాన్ ఖాన్, ఉట్కూరు సురేష్, మహేష్, అశోక్, జగతయ్య, వీర మల్లయ్య, ఉపాధ్యానియులు, ఉపాధ్యాయులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## బోర్ మోటార్ రిపేర్ చేయించిన కౌన్సిలర్

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని నీలగిరి థియేటర్ నందగుట్ట దగ్గర 8వ వార్డులో పనిచేయని బోరును వార్డు కౌన్సిలర్ పంగ రెక్క స్వామి దగ్గరుండి కొత్త మోటార్ వేసించి ప్రజలకు నీరు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు నీటి ఎద్దటి లేకుండా ఉండకూడదని వేరే మోటార్ వేయించమని తెలియజేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది శంకరయ్య పాపయ్య కృష్ణ వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** విద్యుత్ ఉద్యోగుల హయమైన సమస్యలను న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ అధ్యక్షులు పగిడం యాదగిరి కోరారు. శుక్రవారం పోచంపల్లి సెక్షన్ విద్యుత్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన 1104 యూనియన్ జెండాను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యాదాద్రి జిల్లా ప్రాంతీయ కార్యదర్శి యస్ అమర్నాథ్ హాజరయ్యి మాట్లాడుతూ 24 గంటలు ఎండానక వాననక ప్రాణాలు సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్న విద్యుత్ ఉద్యోగుల సంక్షేమం కోసం 1104 యూనియన్ అండగా ఉంటుందని తెలియజేశారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ యూనియన్ దిమ్మె ఏర్పాటు చేయడానికి కృషిచేసిన పోచంపల్లి సెక్షన్ లీడర్ మిస్బావుద్దీన్, బొల్లెపల్లి మహేష్ లను ప్రత్యేకంగా అభినందించారు. విద్యుత్ ఉద్యోగులకు గత మూడు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న ప్రమోషన్లను వెంటనే ఇవ్వాలననీ పెన్షన్ సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జోగు వెంకటేశం, జిల్లా అదనపు కార్యదర్శి ఏ తిరుమలయ్య, జిల్లా కోశాధికారి ఏ శ్రీనివాసరెడ్డి,చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షులు అల్లె రమేష్,చౌటుప్పల్ డివిజన్ కార్యదర్శి గంగుల సోమేశ్వర్ రెడ్డి, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్ రెడ్డి, డివిజన్ అదనపు కార్యదర్శులు అశోక్, నోముల యాదయ్య, డివిజన్ ట్రెజరర్ సురేష్, భువనగిరి డివిజన్ అధ్యక్షులు మీర్జా షకీల్ బేగ్, కార్యదర్శి టి రమేష్ రెడ్డి, గుణగంటి బాబుగౌడ్, శ్రీరామ్ రెడ్డి ,సోమిరెడ్డి జనార్ధన్ మహేష్ నరసింహులు స్వామి మహేష్ యాకుబ్ పాషా, ఎలేంద్ర కుమార్ బొల్లెపల్లి మహేష్ అశోకు జంగయ్య సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జీవో 26ను దుర్వినియోగం చేస్తూ బిల్లులు ఆమోదం

### కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** జీవో నెంబర్ 26ను దుర్వినియోగం చేస్తూ సూర్యాపేట మున్సిపాలిటీలో ప్రతి బిల్లుసహ కలక్టర్ ద్వారా ఆమోదం చేస్తూ కౌన్సిలర్లకు విలువ లేకుండా చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అత్యావసర పరిస్థితుల్లో వరదలు, భూకంపాలు వంటి విపత్తులు సంభవించినప్పుడు మాత్రమే జీవో 26 ద్వారా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేస్తారని, కాని సూర్యాపేట మున్సిపాలిటీలో మాత్రం ప్రతి పనికి జీవో 26ను ఉపయోగిస్తూ కౌన్సిలర్లను దమ్మిలను చేస్తూ చైర్మన్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. బిఆర్ఎస్ నాయకులు కాంట్రాక్టర్లను బాగు చేయడానికి నిధులను దుర్వినియోగం చేశారని ఆరోపించారు. గురువారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో 28 బిల్లులు జీవో 26 ద్వారా ఆమోదింపచేసి, కౌన్సిల్కు సమాచారం కోసం తెలియజేశారని అన్నారు. బాలెంల వద్ద గల డంపింగ్ యార్డులో 90 లక్షల వ్యయంతో మిషనరీని మున్సిపాలిటికి కొనుగోలు చేసి 13 మంది మున్సిపల్ పారిశుధ్య కార్మికుల ద్వారా పనులు చేపిస్తూ కాంట్రాక్టర్ సంవత్సరానికి 35 లక్షలు చెల్లింపులు చేస్తున్నారని, మున్సిపాలిటికి ఎటువంటి ఆదాయం లేకున్నా మూడేళ్ల నుండి కోటి రూపాయలు చెల్లించి అవినీతికి పాల్పడ్డారని అన్నారు. హరితహారంలో కోట్లాది రూపాయలు అవినీతి జరిగిందని, ఐటి హబ్కు, బిటి రోడ్డు పేరుతో 41 లక్షలు వృధా చేశారని, ప్రైవేట్ వ్యక్తి భవనానికి బిటి రోడ్డు ఎలా వేశారని ప్రశ్నించారు. మిషన్ భగీరథ నీళ్ల అవంతిపురం, ఇమాంపేటల నుండి సూర్యాపేటకు రావాలని, ఎక్కడ కరెంట్ సమస్య ఉన్నా, పైపులు పగిలిన నీళ్ల రావడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బైరు శైలేందర్, రాపర్తి శ్రీనివాస్, అనంతుల యాదగిరి, కుంభం రాజేందర్, బచ్చలకూరి శ్రీనివాస్, రవికుమార్, సిరివెళ్ల శభరినాథ్, మాలోతు చంద్రునాయక్, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ధరలకే ఎరువులు విక్రయించాలి

**ప్రజాపక్షం/చింతపల్లి :** ప్రభుత్వం సూచించిన ధరలకే ఎరువులను విక్రయించాలని దేవరకొండ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకురాలు శ్రీలక్ష్మి తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైన ఎరువుల దుకాణాల విక్రయదారులు ఎరువులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శుక్రవారం చింతపల్లి మండల వ్యవసాయ అధికారి పి. శ్రావణ కుమారితో కలిసి మాల్లో ఎరువుల దుకాణాల డీలర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. రైతులకు ఎరువులను సకాలంలో అందుబాటులో ఉంచాలని, అలాగే పురుగుల మందులను, ఎరువులను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని, ఎమ్మార్పీకి మించి అధిక ధరలకు విక్రయిస్తే దుకాణాదారులపై కఠిన చర్యలు తీసుకొని, దుకాణాలను సైతం సీజ్ చేస్తామని ఆమె హెచ్చరించారు.



ఎరువుల అమ్మకపు వివరాలను రికార్డులో ప్రతిరోజు పొందుపరచాలని శ్రీలక్ష్మి సూచించారు. అలాగే రైతులు వానాకాలం వేసిన పంటల వివరాలను సర్వేనెంబర్ వారీగా వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు మధు, శ్రీలత, డీలర్లు యాదయ్య, వాసాశ్రీను, వెంకటయ్య, ప్రసాద్, శ్రీశైలం, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందుతున్న యాస పర్మారెడ్డికి సన్మానం



**ప్రజాపక్షం/ఆత్మకూర్ :** ఉపాధ్యాయునిగా, ప్రధానోపాధ్యాయునిగా 38 సంవత్సరాల 7 నెలల పాటు సేవలందించి, ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్ది ఉద్యోగ విరమణ పొందుతున్న మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల మొరిపిరాల ప్రధానోపాధ్యాయులు యాస పద్మారెడ్డిని పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ముత్యం అశోక్ అధ్యక్షతన ఉపాధ్యాయ బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, పాఠశాల శాశ్వతదాత చింత పట్ల వినుకర్ రావు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ముద్దసాని జయమ్మ, తాజా మాజీ సర్పంచ్ సామ తిరుమలరెడ్డి,గ్రామ పంచాయతీ సెక్రెటరీ అంబోజు శేఖర్, తాజా మాజీ ప్రధానోపాధ్యాయులు దడిపల్లి వెంకన్న పాల్గొని వారి వృత్తి నిబద్ధతను కొనియాడారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ ముదసాని చిన్న శంకరయ్య గౌడ్, మాజీ ప్రజా ప్రతినిధులు బద్దం వెంకటరెడ్డి, పంజాల స్వామి, మాజీ పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ దేవేళ్ల శ్రీధర్, గ్రామ పెద్దలు సామ వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక ఖాళీలకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/ రామన్నపేట:** రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024 25 విద్యా సంవత్సరంలో ఖాళీగా ఉన్న అధ్యాపక ఖాళీలను అతిథి పోస్టులతో భర్తీ చేయనున్నట్లు ప్రిన్సిపాల్ రహత్ ఖానం తెలిపారు. కంప్యూటర్ సైన్స్ 1, డైరీ సైన్స్ 1ల కోసం అర్హులైన అభ్యర్థులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థులకు సంబంధిత సబ్జెక్టు పీజీలో జనరల్ కేటగిరి, బీసీ అభ్యర్థులు 55 శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీలు 50శాతం మార్కులు ఉన్నవారు అర్హులని తెలిపారు. ఎంపికలో నెట్, సెట్, స్లెట్, పీహెచ్డీతోపాటు బోధనా అనుభవానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు జూలై 3న కళాశాలలో సంప్రదించాలన్నారు. ఇంటర్వ్యూ తేదీని దరఖాస్తుదారులకు ఫోన్ ద్వారా సమాచారం అందిస్తామన్నారు.

## భువనగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తా : వెంకటేశ్వర్లు



**ప్రజాపక్షం/భువనగిరి:** భువనగిరి మున్సిపాలిటీలో 21వ వార్డులో డ్రైనేజీపై స్లాబ్ వేసే పనులను భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అలాగే ఆ వార్డు కౌన్సిలర్ ఉదయగిరి విజయకుమార్తో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు అక్కడ ఉన్న ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ నేను చైర్మన్ అయిన తర్వాత మన సొంత వార్డు అయిన 21వ వార్డును అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో ముందు ఉంచుతానని అలాగే ఇక్కడి 21వ వార్డ్ కౌన్సిలర్ విజయకుమార్ కూడా ఇద్దరం కలిసి వార్డులో ఉన్న పెండింగ్ సమస్యలన్నిటిని కూడా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచద్దుల శేఖర్, మహమ్మద్ అలీ, కొండలరావు, కాంట్రాక్టర్ బుగ్గ కృష్ణ మూర్తి, నాగులు తదితరులు పాల్గొన్నారు.

## తుర్కపల్లి పాలసంఘం చైర్మన్గా చంద్రం ఎన్నిక



**ప్రజాపక్షం/తుర్కపల్లి:** మండల కేంద్రంలో శుక్రవారం మదర్ డైరీ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఎన్నిక నిర్వహించారు. కాగా ఈ ఎన్నికలో నూతన డైరెక్టర్లు, జీవిలికపల్లి మల్లేష్, సోమ్మెల సతీష్లు ముత్తిరాశిపల్లి చంద్రంను పాల సంఘం చైర్మన్గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కొత్త చైర్మన్ చంద్రం మాట్లాడుతూ పాల ఉత్పత్తి దారుల శ్రేయస్సు కోసం, పాల సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గంగాదారి నర్సింహులు, పసుల కొమురమ్మ, బోయిని చంద్రయ్య, బోయిని శ్రీను, పసుల నర్సింహులు, ఆకుల నితీష్, బోయిని పుష్పలత, సోమల్ల కరుణాకర్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పసుల సత్యనారాయణ యాదవ్, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు బోరెడ్డి మహిపాల్ రెడ్డి, బోయిని నర్సయ్య, పసుల కనుకరాజు, చాకలి వెంకయ్య, బోయిని మురళి, శ్రీహరి, ఆకుల బిక్షపతి, ఆకుల నరయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలలో పిల్లలను చేర్పించాలి

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** మూడు సంవత్సరములు నిండిన పిల్లలను అంగన్వాడీలలో చేర్పించాలని అంగన్వాడీ సూపర్వైజర్ తిప్పర్తి రాధ అన్నారు. శుక్రవారం ఆమె చిన్నఅడిశర్లపల్లి అంగన్వాడీ కేంద్రంలో స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాంలో భాగంగా 05 సంవత్సరాలలోపు చిన్నారుల బరువులు, ఎత్తులు తీసి ఆరోగ్య అభివృద్ధిని వారి తల్లితండ్రులకు వివరించారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఇంగ్లీష్ విద్య, యూనిఫారం, పాఠ్య పుస్తకాలు, టైం ప్రకారం పౌష్టికాహారం అందించడంతో పాటు ఆట, పాటలు నేర్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ భాగ్య లక్ష్మీ, పంచాయతీ కార్యదర్శి సరస్వతి, ఆయా ధనమ్మ, ఆశ వర్కర్ నీలమ్మ, విద్యార్థులు , విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.